# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


- ఇండియా కూటమితో ఉద్ధవ్ ఠాక్రే కటీఫ్!
- విద్యార్థినుల చొక్కాలు విప్పించిన ప్రిన్సిపాల్
- దళిత అథ్లెట్‌పై 60 మంది లైంగిక దాడి
- ఇద్దరు 'ఆన్‌లైన్' బాధితుల ఆత్మహత్య
- గురుకుల ప్రవేశాలకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్

.. లోపలిపేజీల్లో

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 12.1.2025

కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 198 ‖ వెల (Price) రూ.8.00

స్వామి వివేకానంద జయంతి

ఆదివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: చతుర్దశి తెల్లవారుజామున 5-03 వరకు. నక్షత్రం: మృగశిర ఉదయం 11-24 వరకు, తదుపరి ఆరుద్ర. వర్జ్యం: రాత్రి 7-32 నుంచి రాత్రి 9-04 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-35 నుంచి సాయంత్రం 5-58 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-29 నుంచి సాయంత్రం 5-14 వరకు. అమృతకాలం: రాత్రి 12-57 నుంచి రాత్రి 2-30 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




బీఆర్ఎస్ భువనగిరి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఫర్నిచర్‌ను ధ్వంసం చేస్తుండగా.. అక్కడే ఉండి దౌర్జన్యాన్ని వీడియో రికార్డు చేస్తున్న పోలీసులు

# కాంగ్రెస్ గూండాగిరీ

## భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి

- పార్టీ ఆఫీసులో ఫర్నిచర్, అద్దాలు, టీవీ ధ్వంసం
- పోలీసుల సమక్షంలోనే యూత్ కాంగ్రెస్ అరాచకం
- పోలీస్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళన
- పట్టణంలో భారీ ర్యాలీ.. కాంగ్రెస్ ఫ్లెక్సీల దహనం
- రాస్తారోకోకు దిగిన శ్రేణుల్ని చెదరగొట్టిన పోలీసులు
- భువనగిరిలో ఉద్రిక్తత.. నేడు బీఆర్ఎస్ ధర్నాలు
- దాడులకు భయపడం, ప్రశ్నించడం ఆపం:కేటీఆర్
- ఇందిరమ్మ రాజ్యమంటే దాడులా?: హరీశ్‌రావు
- కాంగ్రెస్ డీఎన్ఏలోనే విద్వేషం నిండి ఉన్నది: కవిత
- ఏడాదంతా డైవర్షన్.. ఇప్పుడు దాడులా?: జగదీశ్‌రెడ్డి
- ప్రభుత్వాన్ని విమర్శిస్తే దాడి చేస్తారా?: పైళ్ల శేఖర్‌రెడ్డి

యాదాద్రి భువనగిరి, జనవరి 11 (నమస్తే తెలంగాణ): అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన యూత్ కాంగ్రెస్ నేతలు మరోసారి రెచ్చిపోయా రు. అధికారం చేతిలో ఉన్నదని గూండాగిరీ ప్రదర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై శనివారం దాడికి తెగబడ్డారు. పోలీసుల ముందే అరాచకానికి దిగి విధ్వంసం సృష్టించారు. ఆఫీసులోని కుర్చీలు, అద్దాలు, టీవీ పగులగొట్టారు. దాడి › 2వ పేజీలో



### నిందితులకు రాచమర్యాదలా?

- 'భువనగిరి' దాడి ఘటనలో పోలీసుల తీరుపై విమర్శలు
- దాడిచేసిన వారిని ముందుసీట్లో కూర్చోబెట్టి మర్యాద › 3
- హెచ్చరికల వీడియోను స్వయంగా చిత్రీకరించిన పోలీసులు

# సెల్ఫీ సరదాకు ఐదుగురు బలి

- విహారయాత్రకు వెళ్లి యువకుల మృతి
- కొండపోచమ్మసాగర్ వద్ద దుర్ఘటన
- ఏడుగురిలో ఇద్దరిని కాపాడిన స్థానికులు
- యువకులందరూ హైదరాబాద్ వాసులే
- మరణించినవారిలో ఇద్దరు సోదరులు
- పేద కుటుంబాల్లో తీరని విషాదం
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం



విహార యాత్రకు బైక్‌పై బయలుదేరిన యువకులు (ప్రమాదానికి ముందు ఫొటో)

గజ్వేల్, జనవరి 11: సరదాగా గడిపేందుకు స్నేహితులు చేసిన విహారయాత్ర విషాదాంతమై అంతిమయాత్రగా మారింది. జీవితంలో తీపిగుర్తుగా ఉండాలని తీసుకున్న సెల్ఫీ వారి చివరి జ్ఞాపకంగా మిలిగిపోయింది. సరదా కోసం జలాశయంలో మునిగినవారు తమ కుటుంబాలను తీవ్ర శోకసంద్రంలో ముంచేశారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్‌లో గల్లంతై ఐదుగురు యువకులు మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. జీవితంలో స్థిరపడి తమ బాగోగులు చూసుకుంటారని కలలు గన్న తల్లిదండ్రులు కన్నబిడ్డలు విగతజీవులవడాన్ని చూసి తట్టుకోలేకపోయారు. వారి రోదనలు చూసి అందరి కళ్లు చెమర్చాయి. పోలీసులు, స్థానికులు › 10వ పేజీలో

# మేఘాతో సీఎం చీకటి ఒప్పందం

**సుంకిశాల గోప్యమేల?**

- సుంకిశాలపై విజిలెన్స్ రిపోర్ట్‌ను బయటపెట్టకపోవడానికి కారణమిదే
- నిర్మాణలోపం బయటపడ్డదేమోనని సర్కార్ భయం
- నివేదికకు దేశరక్షణతో ముడిపెట్టడం విడ్డూరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



**ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేఘా సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని దుమ్మెత్తిపోసిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే ప్లేటు ఫిరాయించిండు. మేఘాను తన జేబు సంస్థగా మార్చుకొని ఢిల్లీ పెద్దల ధనదాహాన్ని తీర్చేందుకు పావుగా వాడుకుంటున్నడు. బ్లాక్ లిస్టులో పెట్టాల్సిన మేఘా సంస్థకు, మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి రూ.4,350 కోట్ల కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కేక్ కోసినట్టు చెరిసగం పంచిపెట్టి భారీ కుంభకోణానికి తెరతీసిండు. -కేటీఆర్**

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ) : సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిన ఘటనపై విజిలెన్స్ రిపోర్టును బయటపెట్టకపోవడానికి మేఘా కృష్ణారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి చేసుకున్న చీకటి ఒప్పందమే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఒక నిర్మాణ సంస్థ ఘోర తప్పిదాన్ని దేశ రక్షణకు ముడిపెట్టి దాయడం విడ్డూరంగా ఉన్నదని శనివారం ఎక్స్ వేదికగా › 5వ పేజీలో



### ఏఎమ్మార్పీకి జలమండలి బృందం

హైదరాబాద్ నీటి సరఫరాకు ప్రత్యామ్నాయంపై మల్లగుల్లాలు › 5



భూపాలపల్లి జిల్లా ఎల్కేశ్వరంలో బాధిత రైతులతో మాట్లాడుతున్న శాసనమండలిలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తదితరులు

# భూములు గుంజుకుంటే ఊరుకోం

- చిన్నకాళేశ్వరం భూనిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాలి › 3
- రైతులకు అండగా ఉండి పోరాడుతాం
- మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ ఎల్కేశ్వరం, సూరారంలో పర్యటన

## లిక్కర్ రేట్లపై దొంగాట



- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే విభేదాల నాటకం!
- మద్యం ధరల పెంపునకు ఇప్పటికే సర్కారు నిర్ణయం!
- ఐదుగురు సభ్యుల కమిటీ 6 నెలల కిందటే సిఫారసు
- ప్రభుత్వం, కంపెనీల మధ్య ఉత్తుత్తి భిన్నాభిప్రాయాలు!
- కంపెనీల ఒత్తిడితో తప్పట్లేదన్నట్టుగా సర్కారు కలరింగ్
- ధరల పెంపుపై నిర్ణయం తీసుకోండి: సీఎం ఆదేశం › 6

## సంక్రాంతికి చీరలేవి సీతక్కా?

- బతుకమ్మ చీరల పథకం రద్దు చేసిన ప్రభుత్వం › 11
- ఎస్‌హెచ్‌జీ మహిళలకు రెండు చీరలిస్తామని హామీ
- వేదికలపై సీఎం రేవంత్, మంత్రి సీతక్క ప్రకటనలు
- పండుగ వచ్చినా చీరల పంపిణీ ఊసెత్తని ప్రభుత్వం

## 'గేమ్ చేంజర్'పై సర్కారు యూటర్న్

- అదనపు షోలు, టికెట్ రేట్ల పెంపు ఉపసంహరణ
- ఈ నెల 16 తర్వాత అమల్లోకి వస్తాయని మెలిక › 16

## మధ్యలోనే ఆగిన టెట్

- 2 గంటలపాటు నిలిచిన పరీక్ష
- రోడ్డుపై అభ్యర్థుల రాస్తారోకో › 6

## యువరైతు ఆత్మహత్య



- సాగు సాగక అప్పులపాలు
- ఆదిలాబాద్ జిల్లాలో బలవన్మరణం › 6








